విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, మే 2023

అభివృద్ధికై జరుగుతున్న సీపీఐ సమరభేరి జాతను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - డోన్ : సమరభేరి జాతను జయప్రదం చేయండని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు అన్నారు. డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై జరుగుతున్న సీపీఐ సమరభేరి జాత ఆదివారం డోన్ మండలం పరిధిలోని కోట్రాయి,గుండాల ,ఇందిరాంపల్లి, చనుగొండ్ల, తాడూరు, ఎద్దు పెంట,మిద్దపల్లి, సీసంగుంతల గ్రామాల మీదుగా జీపు జాత కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. మాట్లాడుతూ డోన్ నియోజక వర్గంలోని 40 చెరువులను హంద్రీనీవా కాలువ ద్వారా నింపాలన్నారు. అదేవిధంగా డోన్‌లో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లతో నిర్వహించబోతున్నామని ఆయన తెలియ జేశారు. ఈ జీప్ జాతలో సీపీఐ డోన్ కార్యదర్శి ఎస్ .పులి శేఖర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా కన్వీనర్ వి నారాయణ, సీపీఐ మండల సహకార దర్శి హుస్సేన్, ఏఐటీయూసీ కార్యదర్శి అబ్బాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాసు,శివయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్య దర్శి సుధాకర్, హసీనా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగ రత్నం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్, నాయకులు పుష్పావతి, చేతి వృత్తిదారుల సమైక్య నాయకులు రామ్మోహన్, సిద్ధార్థ,మనోజ్ తోపాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమరి : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈనెల 22, 23 తేదీలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు శేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మండలంలోని గొడిగనూరు గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. నారా లోకేష్ పాదయాత్ర 22వ తేదీన దొర్నిపాడు మండలం నుండి ప్రారంభమవుతుందన్నారు. 23వ తేదీన చింతకుంట గ్రామం నుండి ప్రారంభమై ఆళ్లగడ్డలోని పాత బస్టాండ్ బహిరంగ సభ ఉంటుందన్నారు. బహిరంగ సభకు మండల ంలోని భూమా అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యక ర్తలు, ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయా లని ఆయనకోరారు. టీడీపీనాయకులుశేఖర్‌రెడ్డి,రామ చంద్రారెడ్డి, రామసుబ్బయ్య,కృష్ణ,శ్రీరాములు,బాబయ్య,నరసింహులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని సేవించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకము అమ్మవారికి కుంకుమార్చనది ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆశీర్వచనం మండపంలో స్పీకర్ని ఆలయ అర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలు అందించారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : స్థానిక ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం మొదటి సంవత్సరం ఇంటర్ ప్రవేశాల కోసం సోమవారం నుండి జూన్ 7వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నూర్జహాన్ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఇసి గ్రూపులు కలవన్నారు. ఈ గ్రూపులో చేరే విద్యార్థులు ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు.ఓసి,బీసీవిద్యార్థులురూ.200లుఎస్సీ,ఎస్టీవిద్యార్థులు రూ.150లు ప్రవేశరుసుం ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

వెలుగోడు : 10 తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఏ.పి మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ప్రవేశం కొరకు జూన్ నెల 7 తేదీ లోగా దరఖాస్తులను ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. ఎస్సి,ఎస్టీలు రూ150 లు, బి.సి, ఓ.సి లు రూ.200లు పరీక్ష ఫీజు చెల్లించాలని , ఆన్ లైన్ లో అప్లై చేసిన డాక్యుమెంట్లు మోడల్ స్కూల్ వెలుగోడులో ఇచ్చి వెరిఫై చేసుకోవా లని అన్నారు. వివరాలకు ప్రిన్సిపాల్,సెల్ నెం : 7032996490 సంప్రదించగలరు.

శ్రీశైలంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సుమారు 40,000 మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఏవి కళ్యాణ మండపం సమీపంలో భూమా ప్రీమియర్ లీగ్ రాయలసీమ స్థాయి క్రికెట్ పోటీలను ఆళ్లగడ్డ తాలూకా బిజెపి ఇంచార్జి భూమా కిషోర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ పోటీలకు రాయలసీమ జిల్లాల నుండి విచ్చేసిన 50 క్రికెట్ టీం లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డలో భూమా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు రాయలసీమ స్థాయిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రికెట్ క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ క్రీడలకు ఒక వేదిక కావాలనే ఉద్దేశంతో రాయలసీమ స్థాయిలో క్రికెట్ పోటీలను జరపడం జరిగిందన్నారు.

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని 15 వ వార్డులో108 వ రోజు గోపాల్ నగర్ లో వార్డు ఇంచార్జ్ సాయిరాం రెడ్డి లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పలు సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావిస్తూ అందరి సంక్షేమం, అభ్యున్నతికై వైయస్ జగన్ అన్న కృషి చేస్తున్నారని తెలిపారు. సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేస్తున్నట్లు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా-లేదా, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేలా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమాల్, శ్రీను, సంపత్,షాకిర్, లక్ష్మి, వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

అరటి రైతుల ఆవేదన - నేల చూపుచుస్తున్న ధర

▸ నెలలోపే రూ. 30 వేల నుండి 7 వేలకు

▸ వ్యాపారస్తులు రాని దుస్థితి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పగలనకా రేయినక ఎండనక వాననక ఆరుగాలం శ్రమించే రైతన్నలకు పంటలు చేతికందుతున్న దశలో ధరలు ఆవేదనను కలిగిస్తున్నాయి. అన్నదాతలుకష్టపడ్డ శ్రమంతా వృధా అవుతూ నష్టాలను మూటకట్టుకుంటున్నాడు. లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ సంవత్సరం పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన అరటి పంట ధర పాతాళంలో పడిపోయింది. నెల ముందు టన్ను రూ.30000వేలు పలికిన అరటి నానాటికి నేల చూపులు చూస్తూ నేడు రు 7వేలకు చేరింది. అరటి పంట బాగుంటేనే వ్యాపారస్తులు అడుగుతున్నారె కానీ లేదంటే ఆ తోటల వైపే చూడడం లేదన్నది రైతుల ఆవేదన. రోజురోజుకు అరటి ధరలు నేలచూపు చూస్తూ ఉండడంతో ఇంకెంత తగ్గుతా యోనని రైతులు ఆందోళన చెందుతు న్నారు. పంట దిగుబడి తో పాటు డిమాండ్ ఉండి ధర కూడా మార్కెట్లో బాగా పలకడంతో తమ కష్టాలన్నీ తీరుతాయన్న ఆశ పడుతున్న దశలో ధర వారి ఆశలను ఆవిరి చేశాయి. పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందన్న ఆశ కూడా కనవడడం లేదు. నెల ముందు పంట కొనుగోలు కోసం క్యూ కట్టిన వ్యాపారస్తులు నేడు దరిదాపుల్లో కూడా కనబడడం లేదు. మండలంలోని మదనంతపురం, కొలిమిగుండ్ల, చింతలయిపల్లి, అబ్దుల్లాపురం, కోరుమానుపల్లి గ్రామాల రైతులు అరటి సాగు చేశారు. ఎక్కువ ధరినప్పుడు కొంతమంది రైతులు పంటను అమ్ముకోగా ఇంకొంత మంది రైతుల చేతికి పంట వచ్చేలోపు ధర పతనమైంది.

పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని కునుకుంట్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన బలమైన గాలులు వీయడంతో పడిన పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామ శివారులోని కల్లాలలో ఉన్న టెంకాయ చెట్టుపై పిడుగు పడడంతో పక్కనే ఉన్న లచ్చంపల్లి పుల్లన్నకు చెందిన గడ్డివాము పై నిప్పురవ్వల పడడంతో దగ్ధమైంది. గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. బనగానపల్లెకు చెందిన అగ్నిమాపక శాఖకు చెందిన ఫైర్ ఇంజన్ గ్రామానికి చేరుకునే సరికి గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. మంటలు పక్క గడ్డివాములకు వ్యాప్తి చెందకుండా అదుపులోకి తీసుకువచ్చారు. సుమారుగా 60000 రూపాయలు కలిగిన పశుగ్రాసం దగ్ధమైందని బాధితుడు వాపోయాడు.

శ్రీశైలం నీటి మునక భూములలో అక్రమంగా నల్ల మట్టి త్రవ్వకాలు

▸ సిరులు కురిపిస్తున్న నల్ల మట్టి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని శ్రీశైలం ప్రాజెక్టు నీటి మునక భూములలోని నల్ల మట్టిని ఓ నాయకుని అండదండలతో వారిని అడ్డం పెట్టుకొని అక్రమార్కులు యదేచ్ఛగా నల్లమట్టిని అక్రమంగా తవ్వుకొని యదేచ్ఛగా విక్రయించుకుంటున్నారు. వేసవికాలం కావడంతో ఈ అక్రమ మట్టి దందా వ్యాపారం జోరందు కోవడంతో మట్టిదంతా వ్యాపారులకు లక్షలాది రూపాయలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. పాములపాడు, వెదురుపాడు, గుమ్మడాపురం గ్రామాలకు చెందిన ఐదు మంది రైతులకు శ్రీశైలం రిజర్వాయర్ నీటి మునక భూములలో మట్టి తవ్వుకునేందుకు జల వనరుల శాఖ అధికారులు వారి పొలాలకే అని అనుమతిచ్చారు. అధికారులు అనుమతి కేవలం వ్యవసాయ భూములలో వారి భూముల అభివృద్ధి కోసం రైతులు మట్టి తరలించుకున్నందుకు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు జల వనరుల శాఖ అధికారులు ఉత్తర్వు లో లేక పూర్వకంగా పేర్కొన్నారు. పాములపాడు ,కొత్తపల్లి మండలాల తాసిల్దారులు ధృవీకరించిన లేఖలో వ్యవసాయ భూములకు రైతులకు మాత్రమే నీటి మునక భూములలోని మట్టిని ఉపయోగించాల్సి ఉంది. తవ్విన మట్టిని వాణిజ్య అవసరాలకు వినియోగించారాదు. అయితే పాములపాడు మండలానికి చెందిన ఓ నాయకుడు బినామీ రైతుల పేర్లు మీద నీటి మునక భూములలో మట్టిని తవ్వేందుకు అనుమతులు పొంది అక్రమంగా మట్టి దందా వ్యాపారం చేపట్టారు. పాములపాడు, కొత్తపల్లి మండలాలకు చెందిన ఐదు మంది రైతులకు వారి పొలాలకు మట్టి తరలింపు నకు అనుమతులు ఉంటే, జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల తదితర గ్రామాలకు చెందిన రైతులకు మట్టిని తరలించి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. రైతులకు ఒక్కొక్క టిప్పర్ 5000వేల నుంచి 5500రూపాయలకు కొను గోలు చేస్తున్నట్లు రైతులు విలేకరులకు తెలిపారు. అక్రమ మట్టి దందా గత మూడు రోజులుగా కొనసాగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. వేసవికాలం కావడంతో రైతులు తమ పొలాల అభివృద్ధి కోసం, పొలాలు గుంతలుగా ఉండడంతో వాటిని పుడుచుకునేందుకు మట్టి అవసరం కావడంతో నల్ల మట్టి సిరులు కురిపిస్తుంది. నాయకుని అండదండతో ఈ అక్రమ మట్టి మాఫియాకు అడ్డు లేకుండా పోయింది. టిప్పర్లు అధిక లోడు వేసుకొని పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ బ్రిడ్జిపై టిప్పర్లు రావడంతో బిజీ ప్రమాదం కు గురయ్యే అవకాశం ఉంది. ఈ నల్ల మట్టి త్రవ్వకం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ స్టాండర్డ్ ట్యాంక్ దగ్గర్లో మట్టి త్రవ్వకాలు జరగడంతో స్టాండర్డ్ ట్యాంకు కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జల వనరుల శాఖ అధికారులు స్పందించి వారు నిద్రమత్తు వీడి ఈ నల్ల మట్టి తరలింపునకు అనుమతి ఇచ్చిన రైతుల పొలాలకు మాత్రమే ఈ మట్టి నీ తరలించే విధంగా చర్యలు చేపట్టి, ఈ అక్రమట్టి దందా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని పలువురు వాపోతున్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - నంద్యాల : పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నంద్యాల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో నివాళులర్పించి నంద్యాల పొన్నపురం కాలనీ సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పునర్ ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చనిపోయి 32 సంవత్సరాలు అవుతున్న ఆయన చేసినటువంటి సేవలు యావత్ భారతదేశం మర్చిపోని జ్ఞాపకాలు రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి శాసనపరమైన గొప్ప మార్పులు తీసుకురావడానికి నాంది పలికారని కొనియాడారు. రాజీవ్ గాంధీ తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళటం ముఖ్యమైనదని రాజీవ్ గాంధీ పదేపదే చెప్తుండేవారని, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉండాలని ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. గ్రామాల స్వయం పోషకత్వం కోసం కేంద్రం నుంచి గ్రామాలకు నేరుగా నిదులు ఇవ్వాలని రాజ్యాంగ హోదా కల్పించడం ద్వారా పంచాయతీరాజ్ సంస్థను బలోపేతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాసు, బండి ఆత్మకూరు మండలం ఇన్చార్జి రవిబాబు, వెంకటేశ్వర్లు, పాల మాబాష, మహిళా నాయకురాలు సరిత, సునీత, శశిరేఖ, యూత్ కాంగ్రెస్ పసుపు అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల : భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పొన్నపురం కాలనీ నీళ్ల ట్యాంకు దగ్గర ఉన్న రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సేవా రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. భారతదేశంలో గ్రామ స్వరాజ్యం రావాలని గ్రామంలో పరిపాలన సాగాలని గ్రామ పంచాయతీ వ్యవస్థను ఎంపీటీసీ జడ్పిటిసి వ్యవస్థలను తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని కొనియాడారు. అద్భుతమైన టెక్నాలజీ తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదని

ఈరోజు సెల్ వాడుకలో ఉంది అంటే అది రాజీవ్ గాంధీ ఘనతనని ఆ మహనీయున్ని కొనిడారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు రామిరెడ్డి పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - గడివేముల : మండల కేంద్రమైన గడివేములలోని స్థానిక గ్రంథాలయం నందు విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాపఠనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్.యం దస్తగిరమ్మ అన్నారు. ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా ముఖ్య అతిథిగా గడివేముల ఉన్నత పాఠశాల హెచ్.యం దస్తగిరమ్మ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తక పఠనం, జాతీయ నాయకుల చరిత్ర చదవడం, చెప్పడం, పిల్లలతో కథలు చదివించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చిన్న తనం నుండి గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెంపొందించుకోవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యాక్రమంలో గ్రంథాలయం అధికారి వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పౌర సదుపాయాలకై ప్రజలు ఉద్యమించాలి

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్ : పట్టణంలోని 24 వార్డులలో నెలకొన్న అపరిష్కృత ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు కోరారు. మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీ అయిన తర్వాత ఈరోజుపొయ్యిలో నుండి పెనంలోకి పడినట్లుగా ప్రజల తీరు మారిందని అన్నారు. పట్టణంలో ఏ వీధి లేకి పోయినా చిన్న పాటి వర్షానికి రోడ్లు చేపల చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక వీధిలలో సిమెంట్ రోడ్లు అలాగే 24 వార్డు లో డ్రైనేజ్ సిస్టం లేక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనివల్ల చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు ఆగి దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాల బారిన మున్సిపాలిటీలో ప్రజలు పడుతున్నారని అన్నారు. దోమల నివారణకు పట్టణంలో ఫాగింగ్ చర్యలు చేపట్టడం లేదని, పట్టణంలో కుక్కలు ప్రజల పైన చిన్నారుల పైన వృద్ధుల పైన వీరవిహారం చేస్తున్న మున్సిపాల్టీ అధికారులు పట్టినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.వీధులలో ప్రజలు తిరగాలంటే భయ భ్రాంతులకు గురవుతున్నారని, పట్టణ ప్రజలకు దాహార్తి సమస్యను వెంటనే తీర్చాలని 116 కోట్లతో ప్రారంభించిన స్కీము నీల ట్యాంకులు మొండి గోడలు గా మిగిలాయి తప్ప ప్రజల దాహార్తి తీరడం లేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిదులు ప్రజల పైన భారాలు ఎలా వేయాలా ఎలా ముక్కుపిండి వసూలు చేయాలనే దానిపైన చూపిన శ్రద్ధ మున్సిపాలిటీలో ప్రజలు సమస్యలపై లేదన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు తీర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి పట్టణంలో 24వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే పట్టణ ప్రజల ను సమీకరించి సీపీఎం పార్టీగా మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎన్ స్వాములు, ఏ సురేంద్ర, డి రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మెట్ట పొలాలకు లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని మండ్లం, తంగడంచ, భాస్కర పురం గ్రామాల పరిధిలోని ఐదువేల ఎకరాల మెట్ట భూములకు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించే వరకు ఈ జల దీక్ష విరమించమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి ఫకీర్ సాహెబ్ సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఆదివారం మండ్లం గ్రామంలో జరుగుతున్న జలదీక్ష 26వ రోజుకు చేరుకోవడంతో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ, రైతులు చేస్తున్న జల దీక్షకు సంఘీభావం ప్రకటించడం తోపాటు రైతులు చేసే ఆందోళనకు ప్రత్యక్ష పోరాటం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతానికి త్రాగు, సాగు,నీరు పేరుతో హంద్రీనీవా, రాయలసీమ ముచ్చుమరి ఎత్తిపోతల ద్వారా నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న పాలకులు నందికొట్కూరు ప్రాంతంలో తలపై ఉన్న నీళ్ల నోట్లోకి దిగరాన్ని చందంగా ఉందన్నారు. తమకు త్రాగునీరు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని వారు విమర్శించారు.జాతీయ ప్రయోజనాల కోసం, శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం, సర్వస్వం కోల్పోయి మెట్ట ప్రాంతాలలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్న పేద, బడుగు ,బలహీన వర్గాల రైతుల భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు.తమ పొలాలకు సాగునీరు అందే వరకు రైతులు చేస్తున్న పోరాటాలకు సిపిఎం ప్రజాసంఘాలు మద్దతుగా ఉండి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి సురేష్, శివప్రసాద్, శ్రీనివాసులు ,నాగరత్నం, ఈశ్వరయ్య ,దాసు, విజయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, మే 2023

గ్లోబుల్ కళాశాలలో చేరి విద్యార్థులు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర - గోనెగండ్ల : ప్రభుత్వ గుర్తింపు లేని జీనియస్ గ్లోబుల్ కళాశాలలో విద్యార్థుల చేరి వారి జీవితాలను నా చేసుకోవద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజ యేంద్ర తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన గోనె గండ్లలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల కార్యదర్శి మునిస్వామి అధ్య క్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న కళాశాల యజ మాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జీనియస్ గ్లోబ పరిస్థితిలో కళాశాలలో మీ పిల్లలను చేర్పించి మీ పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు తెలిపారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖలీల్, ప్రవీణ్ ,సురేష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : భారత దేశంలో సమాచార వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కంప్యూటర్ రంగానికి పునాదులు వేసింది భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి పైవిధంగా ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయం నందలి రాజీవ్‌గాంధీ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సి క్యాంపు సెంటర్ నందు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి రాజీవ్ గాంధీ కృషి మరువ లేనిదని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించారని, కేంద్ర ప్రభుత్వ సంస్థలలో సాంకేతి కత పెంచి మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు సత్వరమే అందేలా కృషి చేశారని, దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామాల రూపురేఖలు మార్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం హైదరాబాద్ లో హైటెక్ సిటీ నెలకొల్పడంలో రాజీవ్ గాంధీ తోడ్పాటు మరువలేనిదని. భారత దేశ చరిత్రలో చిన్న వయసులో ప్రధానిగా దేశానికి విశిష్టమైన సేవలు అందించి చివరకు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని భారతదేశ పార్లమెంట్ చరిత్రలో రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 411 లోక్ సభ స్థానాలు గెలిచి చరిత్ర సృష్టించిందని, జాతీయ విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలు నెలకొల్పి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించారన్నారు. నేడు దేశ వ్యాప్తంగా 700 జవహర్ నవోదయ విద్యాలయాలలో 12 లక్షల మంది విద్యార్థి/ విద్యార్థినులు ఉన్నతమైన విద్య ఉచితంగా పొందడం రాజీవ్ గాంధి ముందు చూపునకు నిదర్శనమని భారత దేశంలో విద్యార్థులు/యువకులతో ఎక్కువగా కలిసి మాట్లాడిన ప్రధాని రాజీవ్ గాంధీ ఒక్కరే అని సుధాకర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్త కోడుమూరు నియోజవర్గం ఇన్చార్జి దామో దరం రాధాక్రిష్ణ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ సి హెచ్ బజారన్న కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ మైనార్టీ సెల్ సిటి అధ్యక్షులు ఖజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు కే.ప్రమీల ఎస్సీ సెల్ చైర్మన్ డబ్ల్యూ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు బి.సుబ్రహ్మణ్యం, జె.వి అభి నాయుడు, ఐ ఎన్ టి యు సి జేమ్స్, ఆశీర్వాదం మొదలైన వారు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలు చేరుకోవాలి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చునని వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజారామ్ కొల్లే అన్నారు కర్నూల్ నగరంలో సాయి సుబ్బయ్య రవీంద్ర హైస్కూల్‌లో జరుగుతున్న పినాక శిక్షణ తరగతులకు ఆయన చెన్నై నుంచి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమ శిక్షణతో విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఎంతటి లక్ష్యాలను అయినా చేరుకో వచ్చునని దానికి ఉదాహరణగా ఐఆర్ఎస్ అధికారి బి యాదగిరి,డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌లు నిలుస్తారని వారు గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన ఐఆర్ఎస్ అధికారిగా, డాక్టర్ గా విధులు నిర్వహించడమే గాక గత పది సంవత్సరాలుగా రాయలసీమలోని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడం కోసమే పినాక సంస్థను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యను అందిస్తున్నారని అలాగే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి క్రమశిక్షణతో ప్రయత్నం చేస్తే తప్పక సఫలం అవుతాయని విద్యకు క్రమశిక్షణ కలిగిన జీవన విధానం తోడైతే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. పినాక కర్నూల్ సెంటర్ కోర్స్ డైరెక్టర్ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజారామ్ కొల్లే పినాక శిక్షణ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో పినాకలో శిక్షణ పొందిన విద్యార్థుల విద్యార్థులు గొప్పస్థాయి లో ఉండాలని అభిలాషించారు. అధ్యాపకులు సునీతారోస్,జోసఫ్ నోయల్,యశోద,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్,మదాసి మాదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,ప్రజా పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బలరాం,ఎర్రకోట మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగానికి పునాదులు వేసింది రాజీవ్ గాంధే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 1940 ఆగస్టు 20న జన్మించిన రాజీవ్ గాంధీ, రాజీవ్ గాంధీ 1991 మే 21న తమిళనాడు రాష్ట్రంలో పోరుబందర్‌లో హత్యకు గురయ్యాడని,32వ వర్ధంతిని,ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో స్థానిక కార్యాల యంలో ఆదివారం చిత్రపటనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పిం చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ భారత రత్న 'రాజీవ్ గాంధీ హయాంలో కంప్యూటర్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి, టెక్నీషియన్లను గనతను ప్రవేశపెట్టి ,ఎస్టీడీ ఇంటర్నెట్ సేవలను వినియోగంలోకి తెచ్చారన్నారు.గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు అభివృద్ధికి ఇచ్చే అవకాశం కల్పించడం జరిగిందన్నారు,18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఇయనదన్నారు .దేశ ఆర్థికాభివృ ద్ధిని ముందుకు నడిపించిన ఘనత,దేశ సంస్కరణల దిశగా ఈయన నడిపించారని తెలిపారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి హయాంలోనే భారత దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. టెక్నాలజీ రాహుల్ గాంధీ హయంలోని దేశంలో అభివృద్ధి చెందిదని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో నాయకులు అనంత కుమారు, జగదీష్ ,లక్ష్మణ్ హరీష్, మధు బాలాజీ ,శిక్షావలి, సల్మాన్, భరత్, ధను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జనగణమణ షార్ట్ ఫిలిం ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు మండలం గార్గేయపురం గ్రామానికి చెందిన యూసుఫ్ దర్శకత్వంలో తీసిన జనగణమణ షార్ట్ ఫిలింను ప్రారంభించిన టీడీపీ నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి షార్ట్ ఫిలిమ్‌లు ఎన్నో తీయాలని ప్రోత్సహించారు. మరింత అభివృద్ధి జరగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిలిం యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య అధికారులకు పట్టదా?

శుభ్రత పాటించకపోవడంతో పురుగుల నీళ్ళు

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండలో వారం రోజులైన నీళ్ళు రావు వచ్చిన కొద్దిసేపే తరువాత మళ్ళీ వారం వరకు వేచి చుడాల్సిన పరిస్థితి దేవనకొండలోనెలకొంది. దేవనకొంలో ప్రధాన రహదారి వెంట, మూగితాత కొట్టాల, మాల వీది,బిసి కాలనీ, తదితర ప్రాంతాలలో నీటి సమస్య నెలకొంది. ట్యాంకులు క్లినింగ్ చేయకపోవడంతో నీటిలో పురుగులు వస్తున్నట్లు ప్రజలు తెలిపారు. నీటి ఎద్దడి నివారణ ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - పత్తికొండ : ఆదర్శనీయం కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య అన్నారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో కొల్లి నాగేశ్వరరావు మూడవ వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పి.రామ చంద్రయ్య మాట్లాడుతూ కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు విద్యార్థి దశ నుండే ఉద్యమాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో కీలక బాధ్యతలను తీసుకొని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ సమస్యలపై, నీటిపారుదల ప్రాజెక్టులపై అనేక రచనలను రాశారని, రాయలసీమ కృష్ణా జలాలను మళ్లించాలని నిరాహార దీక్షలు చేపట్టి, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపట్టా రని ఆయన గుర్తు చేశారు. కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయ మని ఆయన ఆశయ సాధనకు ఉద్యమాలు చేపడతామని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కారన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, తుగ్గలి మండల సీపీఐ కార్యదర్శి సుల్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, తిమ్మయ్య, గురుదాస్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు ఎం.కే.సుంకన్న, మాదన్న, భక్షాల ఈరన్న, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ సిటీ : రైతుల ఉద్యమ కెరటం కొల్లి నాగేశ్వరరావు రైతు సమస్యలపై అను నిత్యం పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించారని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం కొనియాడారు. ఏఐకేఎస్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వ రరావు 3వ వర్ధంతిని ఆదివారం స్థానిక సిఆర్ భవన్ లో నిర్వహించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొల్లినాగేశ్వరరావు చిత్రపటానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు విద్యార్థి నాయకునిగా, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శిగా పనిచేశారని, రైతుల సమస్యల కొరకు అవిశ్రాంతంగా పనిచేశారని అన్నారు. మాన్ శాంట్రో పత్తి విత్తనాల ధరలు తగ్గించాలని కంపెనీ యాజమాన్యంపై కేసు వేసి విజయం సాధించారన్నారు.బహుళ జాతి విత్తన కంపెనీలు చేస్తున్న దోపిడీపై అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారని తద్వారా దేశంలో రైతులకు కోట్లాది రూపాయల ప్రయోజనం జరిగిందన్నారు. గోదావరి జలాల అథారిటీ నియమించాలని ఉద్యమించారని,నిత్యము కరువుకు గురి అవుతున్న రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాల మళ్లింపే ప్రధానమైన పరిష్కారము అని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను తక్షణమే పూర్తి చేయాలని పోరాటం నడిపారన్నారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమించారని కొనియాడారు. పులిచింతల,పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణంలో రైతుల పక్షాన నిలబడి పోరాడారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని పండిన పంటను ప్రభుత్వమే న్యాయమైన ధరకు కొనుగోలు చేయాలని రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశారని కొనియాడారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి నగర నాయకులు సోమన్న, రామచంద్ర,నీలకంత, మునిస్వామి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు రైతాంగా పోరాట యోధులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఎమ్మినూరు పట్టణ సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్తన్న, మంత్రాలయం సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ నాయకులు బాలు, సుంకన్న,పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు బాల్యం నుండి కమ్యూనిస్టు భావాలను ఆకలింపు చేసుకొని అన్యాయాలను ఎదిరించడం ప్రారంభించారు. నూజివీడు తాలూకాలో దారి డొంక లేని ఒక మారుమూల గ్రామం గుడిపాడులో ఆయన జన్మించారు. కనీసం స్కూలు అవకాశాలు కూడా లేని ఈ గ్రామంలో ఒక మనిషి భుజాల మీద ఎక్కించుకుని ఈయనను ప్రతిరోజు స్కూల్కి తీసుకు వెళ్లేవారు. అలా ముసునూరు హైస్కూల్లో చదువుకుంటూ ఏఐఎస్ఎఫ్ సభ్యునిగా చేరి ఉద్యమ ప్రస్థానం ప్రారంభించారు. ముసునూరు హైస్కూల్లో ఏ ఎస్ ఆర్ కృష్ణ,అట్లూరి బసవ రెడ్డి, అట్లూరి రాజేశ్వరరావు, పాలడుగు వెంకటరావు (మాజీ మంత్రి), పాలడుగు ధర్మ లింగారావు తదితరులు ఈయనకు సహచరులుగా ఉన్నారు. ఉద్యమ నేపథ్యంలో ముసునూరు హైస్కూల్ నుండి సస్పెండ్ చేయగా ఏలూరు లో చదువు కొనసాగించారు. తరువాత కాలంలో విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాల లో డిగ్రీ చదివారు. అక్కడ కొల్లి నాగేశ్వరరావు తో పాటు ఈడ్పుగంటి నాగేశ్వరరావు, పాట్లూరి నాగేశ్వరరావు, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులతో కలిసి విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాగిన విశాఖ ఉక్కు ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా కీలక పాత్ర వహించారు. సంజీవరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో ఆరు మాసాల పాటు శిక్ష అనుభవించి జైలు జీవితం గడిపారు. తరువాత ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ జిల్లాలో యువజన ఉద్యమం నిర్మాణానికి కృషి చేశారు. కృష్ణా జిల్లా కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శిగా, తరువాత కార్యదర్శిగా ఎన్నికై సుదీర్ఘ కాలం పాటు జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక భూమిక వహించారు. ఈ కాలం లోనే కనిమర్ల, పర్వతాపురం పోరా టాన్ని ప్రారంభించడం, తరువాత చెట్టు పట్టాల కొరకు ఉద్యమాన్ని జిల్లాలో 22 కేంద్రాలలో నిర్వహించి పేదలకు భూములు సాధించడంలో కీలక భూమిక వహించారు. రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా రాయలసీమకు కృష్ణా జలాలు అందించాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించారు.మాన్సాంటో వంటి బహుళ జాతి కంపెనీలను ఎదుర్కొని రైతుల పక్షాన నిలిచి విజయం సాధించారు. వ్యవసాయ రంగ సమ స్యల పైన, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పైన పలు గ్రంథాలు రచిం చారు. రైతు సమస్యలపై అనేక వ్యాసాలు రాశారు. ఏ పనిని చేపట్టిన పట్టు విడుపులు లేకుండా ఆహారహం కష్టించి ఫలితాలు సాధించటం కామ్రేడ్ కొల్లి పట్టుదలకు నిదర్శనం. స్వార్థ చింతన లేకుండా ప్రజల కోసం తుదికంటా పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు గారి జీవితం ధన్యం వారు తెలిపారు.

దేవనకొండ : రైతు భాందవుడు, రైతు నాయకులు కొల్లి నాగేశ్వరరావు 3వ వర్ధంతి స్థానిక సీపీఐ కార్యాలయంలో రైతుసంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్, లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాగిన విశాఖ ఉక్కు ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా కీలక పాత్ర వహించడం జరిగిందన్నారు. కృష్ణా జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, కార్యదర్శిగా ఎన్నికై సుదీర్ఘ కాలంపాటు సీపీఐ నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందించాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించారు.మాన్సాంటో వంటి బహుళ జాతి కంపెనీలను ఎదుర్కొని రైతుల పక్షాన నిలిచిన ఘనత అన్నారు. వ్యవసాయ రంగ సమస్యల పైన, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పైన పలు గ్రంథాలు రచించి, రైతు సమస్యలపై అనేక వ్యాసాలు రాశారని, పట్టు విడుపులు లేకుండా ఆహారహం కష్టించి ఫలితాలు సాధించటం కామ్రేడ్ కొల్లి పట్టుదలకు నిదర్శనమన్నారు. ఆయన ఆశయ సాధన ఆదర్శం అన్నారు.నాయకులు శేఖర్, హరి ,తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారిని గుర్తుంచుకోవాలి

విశాలాంధ్ర వెల్దుర్తి : దేశం కోసం తమ ధన మాన ప్రాణాలను బలిదానం చేసిన త్యాగాలను ప్రతి క్షణం గుర్తుంచుకోవాలని గ్రంథాలయ అధికారి కవిత భాయ్ అన్నారు ఆదివారం వెల్దుర్తి గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గ్రంథాలయ అధికారి కవితబాయి విద్యార్థినిలకు దేశభక్తి గేయాలు పాడించి దేశానికి వారు చేసిన సేవలను గుర్తించుకోవాలని వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ (నంద్యాల జిల్లా) : వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆత్మకూరు టౌన్ మండలంలో ని వడ్లరామాపురం గ్రామం వైఎస్ఆర్సీపీ నాయకులు బాలస్వామి యాదవ్ తమ్ముడు వివాహ కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణం లోని 13వ వార్డు వాలింటర్ జాకీర్ వివాహ కార్యక్రమానికి శ్రీశైల నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి హాజరై నూతన వరుడుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, పట్టణ మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గతుకులమయం.. ప్రయాణం నరకం

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె - కప్పట్రాళ్ల రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.పిల్లిగుండ్ల గ్రామం నుంచి కప్పట్రాళ్ల స్టేజీ వరకు రహదారి గతుకులమయంగా తయారైంది. 14కిలో మీటర్ల రోడ్డు అడుగ ుడుగునా గతుకులమయంగా మారడంతో గమ్యం చేరాలంటే వాహన దారులు నరకయాతన పడాల్సిందే వర్షం పడినప్పుడు మరింత ఇబ్బందు లు తప్పవని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికా రులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ (నంద్యాల జిల్లా): పట్టణంలోని శిల్పా టౌన్షిప్ వద్ద ఉన్న రోటరీ ఆరోగ్య వేదిక వద్ద ఆదివారం జరిగిన క్రీడాకారుల వ్యాయామ శిబిరంలో పట్టణ సీఐ జీవన్ గంగానాథ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై తైక్వాండో క్రీడాకారులకు మెడల్స్, బ్లాక్ బెల్ట్‌లు సర్టిఫికెట్లను అందజేశారు. వారు మాట్లాడుతూ, క్రీడాకారులు గెలిచినా,ఓడినా సమానంగా తీసుకోవా లని క్రీడల వల్ల ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఏరోబిక్స్ వ్యాయామ శిబిరంలో డాక్టర్ రాంగోపాల్ రెడ్డి పాల్గొని క్లాపింగ్ థెరపీలో శిక్షణ ఇచ్చారు. తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ ఎల్.టి చంద్రమౌళి, టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా చెరుకులపాడు నారాయణ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని చెరుకులపాడు దివంగత నేత వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చెరుకులపాడు నారాయణ రెడ్డి, సాంబశివుడు,వర్ధంతి సందర్భంగా చెరుకులపాడు గ్రామంలో ఘాట్ వద్ద నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీ దేవి, సోదరులు వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి ,ఎంపిపి డాక్టర్ వెంకటరామిరెడ్డి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తునహాజరై మహానేతకి పత్తికొండ నియోజకవర్గం, డోన్ నియోజకవర్గంలోని అభిమానులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం సమాధి ఆవరణంలో లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్నిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకు లు చెరుకులపాడు రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీన రవి రెడ్డి, అల్లు గుండు శ్రీరామ్‌రెడ్డి, బోయినపల్లె,అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.